అంతుచిక్కకుండా
ఆ వూరిలో
జరుగుతున్న
మరణాల మిస్టరీని
అతనెలా ఛేదించాడు?

# పిన్‌సా మిస్టరీ

గంటి
రమాదేవి
కథ

'నాకు ఒకవైపు రిలీఫ్‌గాను ఆనందంగాను వుంది. మరోవైపు విచారంగా, వర్రీగా వుంది—' ఇన్‌స్పెక్టర్ పరగుణం పరశురాంతో అన్నాడు.

పరశురాం "పిన్‌సా" గ్రామానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా చార్జ్ తీసుకోవడానికి వచ్చాడు.


"మీరు కోరుకొన్న చోటుకు బదిలీ అయింది కాబట్టి, మీకు ఆనందంగా వుండొచ్చు, కానీ వర్రీ ఎందుకు?" ప్రశ్నించాడు పరశురాం.

పరగుణం నిట్టూర్చి అన్నాడు. 'మీకు తెలీదు పరశురాం! 'పిన్‌సా' గ్రామం ఒక మృత్యు గహ్వరం. ఇక్కడ ఎవరెప్పుడు ప్రాణాలు కోల్పోతారో తెలియదు. నవ్వుతూ తుళ్లుతూ వున్న యువతీ యువకుల నుంచి ముసలివాళ్ల వరకు, పాలుతాగే పసిపాపల నుండి కోడె దూడల్లా ఎగిరే స్కూలు పిల్లల వరకు, హఠాత్తుగా మరణిస్తుంటారు—'

"మరి పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంటుకు తెలియజేయలేదా—"

"అదీ చేసాం. వాళ్లు వచ్చి వెళ్లారు. వాళ్లకూ అంతుబట్టలేదు— అసలిది రోగమయితే కదా! ఏదో అదృశ్య శక్తి ఈ గ్రామాన్ని ఆవహించింది. చనిపోయిన మనుషులంతా ఆ శక్తి బలి తీసుకుందని నా నమ్మకం—"

ఉలిక్కిపడ్డాడు పరశురాం. "మిస్టర్ ఇన్‌స్పెక్టర్! మీరు పోలీసులయి వుండీ, కంటికి కనపడని శక్తులూ, గిక్తులు అంటే నమ్ముతారా—" కొంచెం కఠినంగా అడిగాడు పరశురాం.



పరగుణం పేలవంగా నవ్వి అన్నాడు.

"ముందు ముందు మీకే తెలుస్తుంది. హెల్త్ డిపార్ట్‌మెంటు నుంచి, 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసన్' నుంచి డాక్టర్లు వచ్చారు. పరిశోధించారు. మరణించిన వాళ్ల పోస్ట్ మార్టంలో ఏమీ తెలియలేదు. అందుకే ఇది మానవాతీత శక్తి అన్నాను—"

"డామిట్! కారణం తెలిసేంత వరకు ఇటువంటి ఒపీనియన్స్ వుంటాయి. కారణాలు తెలిస్తే, ఈ అతీత శక్తులన్నీ మాయమయిపోతాయి." పరశురాం అన్న మాటలకు పరగుణం అన్నాడు కొంచెం సేపు ఆలోచించి.

"ప్రొఫెసర్ అయ్యల వరసయ్య తెలుసు కదా. మెడికల్ కాలేజీలో లెక్చరర్— సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసన్ టీచ్ చేస్తూ వుంటాడు. చాలా పేరున్న డాక్టర్. ఏదీ అంత తొందరగా వదలని వ్యక్తి. ఆయనే చెప్పాడు. ఐ యామ్ సారీ— నాకూ అంతుపట్టడం లేదు, ఈ మరణాలు ఎలా సంభవిస్తున్నాయో— అని.. చేతులెత్తేసాడు...."

పరశురాం పోలీసుస్టేషను చుట్టూ చూశాడు. కొంత దూరంలో వుంది "పిన్‌సా" గ్రామం.

ఊరుదాటిన తర్వాత అంతా దట్టమైన అడవి. ఊరికి ఒకవైపున "స్థాయి గంగ" ప్రవహిస్తూ వుంది. సంవత్సరంలో నాలుగయిదు నెలలు 'స్థాయి గంగ'లో ఎక్కువ నీళ్లుండవు. వర్షాకాలంలో నది నిండుగా వుంటుంది. వర్షాలెక్కువయితే "స్థాయిగంగ" పొంగుకు వూళ్లే కొట్టుకుపోతాయి. "స్థాయి గంగ" అంత స్థాయిలో ఈ మధ్యకాలంలో పొంగలేదు.

పరగుణం జీపు ఎక్కుతూ పిలిచాడు పరశురాంని.

"ఫామిలీని ఇక్కణ్ణుంచి ఎప్పుడో పంపించి వేసాను. ప్రాణాలు అరచేత పట్టుకుని ఇన్నాళ్లు మీ కోసం ఎదురు చూసాను. బెస్ట్ ఆఫ్ లక్"— అని వీడ్కోలు సూచనగా చెయ్యి వూపాడు.

"పరగుణం! ఈ అడవుల్లో వక్కలెట్లులాటి డేంజర్స్ వున్నాయా"— పరశురాం అడిగాడు.

"అంతకంటే భయంకరమైనది వుందని చెప్పాల్సి వస్తుంది, మీరు అడిగారు కాబట్టి. మన ఖాకీ బట్టలకు, తుపాకులకు, మన పీనల్‌కోడ్‌కూ భయపడని...."

"అతీత శక్తే—" వ్యంగ్యంగా అన్నాడు పరశురాం—

"శక్తి కాదు వ్యక్తి—" పరగుణం సమాధానం చెప్పాడు.

"ఎవరు?—"

"పిండ తీతు—"

"హు ఈజ్ హి—"

"మన పోలీసులు చెబుతారు— నేను బయలుదేరుతున్నాను. లేటయితే ట్రైన్ మిస్ అవుతాను. గుడ్‌బై టు 'పిన్‌సా'— గుడ్ బై టు హెల్!— సో లాంగ్—"

పోలీసు జీపు 'పిన్‌సా' అడవుల్లోకి మాయమయింది.

* * *

పరశురాం "పిన్‌సా" వచ్చి మూడు రోజులయింది. పెద్దగా కేసులు లేవు. మరీ 'బోరు'గా వుంది.

పోలీసు జీపులో పన్నెండు మైళ్లలో వున్న పట్నానికి వెళ్లి తనకు కావల్సిన సామాను తెచ్చుకున్నాడు. పోలీసు జవాను వంటచేసి పెడుతున్నాడు.

పరశురాం పెద్దకూతురు నాలుగో

తరగతి చదువుతూ వుంది. రెండోవాడి వయస్సు సంవత్సరం లోపే. ఎకాడమిక్ ఇయర్ అయిన తర్వాత 'ఫామిలీ'ని తెచ్చుకో వాలనుకుంటున్నాడు.

"పిన్‌సా"లో ఇళ్లు దొరుకుతాయి సుల భంగానే. ఎనిమిదో తరగతి వరకు చదువు చెప్పే స్కూలు కూడా వుంది.

ప్రొద్దుట నుంచి స్టేషన్‌లో ఖాళీగా కూర్చుని విసుగెత్తి "పిన్‌సా" గ్రామంలోకి బయలుదేరాడు పరశురాం జీపులో.

మట్టి, రాళ్లతో కట్టి ఇళ్లు, చాలా భాగం— పూరిపాకలున్నాయి వూరి చివర. ఒకటో రెండో పక్కా భవంతులున్నాయి.

ప్రక్కనే కూచున్న జవాన్‌తో అన్నాడు పరశురాం. మనకు ఇక్కడ పోర్షన్ దొరుకు తుందేమో వాకబు చెయ్యి— తర్వాత—"

పోలీసు జవాన్ వులిక్కిపడి అడిగాడు 'ఎందుకు'?

'నాకే. మా ఫ్యామిలీ వస్తే కావాలి కదా—'

"వద్దు—వద్దు— ఈ వూళ్లో వుండొద్దు సార్— చాలా డేంజర్ సార్—"

"నాన్‌సెన్స్! ఎందుకు వుండొద్దు— వూరి వాళ్లంతా లేరూ?"

"ఉన్నారు సార్! క్షణక్షణం భయపడు తూ! మన స్టేషన్‌లో స్టాఫంతా మొదట్లో ఇక్కడే వుండేవాళ్లు సార్— ఇప్పుడు మేమం తా ఇక్కడ కాపురాలు వుండడం లేదు— ఇక్కడికి ఎనిమిది మైళ్లలో వున్న "జమ్మనపా లెం"లో వుంటున్నాం. రోజూ సైకిలుమీద డ్యూటీకి వస్తున్నాం. సైకిలు తొక్కలేని వాళ్లు స్టేషన్ ప్రక్కనున్న జీప్‌హౌస్‌లో వుంటూ, వారానికో, పది రోజులకో వెళ్లి వస్తూ వున్నారు..."

"అసలు మీరంతా ఎందుకు భయపడు తున్నారు?

"సార్! ఆ పెండతీతు పూజలకు భయపడి—"

"పెండతీతు పూజలు అంత భయంకర ంగా వుంటాయా! బలులేమైనా వేస్తాడా—"

## తమ్ముడు



"ఎందుకురా తమ్ముడు అలా ఏడుస్తున్నాడు! చిన్నవాడు కదా, వాడు ఏది అడిగితే అదివ్వమని చెప్పాలా నీకు!" వంట గదిలోంచి అరిచింది కాంతం.

"అలాగే చేసానమ్మా...! వాడు ఆడుకోవటాని కి ఓ గుంట తవ్వమ్మంటే తవ్విచ్చా. ఇప్పుడేమో ఆ గుంటని ఇంట్లోకి తెమ్మని పేచీ పెడుతున్నాడు" అన్నాడు వాని.

—గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)

"నరబలులు—" కొంచెంగా వణకుతూ అన్నాడు పోలీస్ జవాన్.

జీపు వెనక్కు తిరిగింది— "పిన్‌సా" పెద్ద వూరేం కాదు.

"వాట్— వాడు మనుషులను బలిస్తూ వుంటే అరెస్టుచేసి రిమాండ్‌లో పెట్టచ్చుగా —"

"వాడు మనుషులను కత్తులతో చంపడు

విరాగ్గా అన్నాడు పరశురాం— మరెలా చంపుతాడు?

"ధూపంతో—"

* * *

వారం రోజులయింది. "పిన్‌సా" కొచ్చి పరశురాం. ఈ పిండతీతంటే పోలీసులు సైతం ఎందుకు భయపడుతున్నారో అర్థం కాలేదు.

స్టేషన్ చాలా నిశ్శబ్దంగా వుంది. ఉన్న పోలీస్ జవాన్లందరూ ఏదో మిషతో "పిన్‌సా" నుంచి వెళ్లిపోయారు.

పరశురాం, పర్సనల్ జవాన్ విధిలేక వుండిపోయాడు. వాడి ముఖంలో దాగివున్న "టెర్రర్" వాడి శరీరంలో నుంచి, ప్రతీ సూక్ష్మ రంధ్రం నుండి సెగలుగా బయటకు వస్తూంది.

"సార్! ఈ రోజు తొందరగా పడుకోండి— తెల్లవారిన తర్వాత తొమ్మిది వరకు బయటకు రావద్దు" బతిమాలుతూ చెప్పాడు జవాన్—

"పిరికి పందలు— ఎవడ్రా ఈ పిండతీతు— పెద్ద మాంత్రికుడా? ధూపంతో చంపుతాడా— ఇవాళిటి ప్రత్యేకత ఏంటి? తొమ్మిది వరకు ఎందుకు బయటకు రాకూడదు?" కోపంగా అన్నాడు పరశురాం. అతని దృఢమైన శరీరం ఆవేశంతోను, కోపంతోను పొంగింది.

"ఈ రోజు చతుర్దశి. పిండతీతుకు ఇష్టమైన రోజు. ఈ రాత్రి మూడు గంటలకు పిండతీతు ఏదో పూజ చేస్తాడట. ఆ పూజలో చాలా పెద్ద ఎత్తున, హారతి కర్పూరం, అగరు వత్తులూ కాలుస్తాడు".

"ఈ తీతువుగాడు పూజ రహస్యంగా చేస్తాడా?"

"లేదు— బహిరంగంగానే. ఆ పూజలో పిండతీతు కుటుంబం అంతా పాల్గొంటుంది—" జవాన్ నెమ్మదిగా చెప్పాడు.

పాపం జవాన్! రెండు రకాల భయాలకు బానిస. ఒకటి పై అధికారి భయం. రెండోది 'పిండతీతు' భయం.

"పిండతీతు పూజ చెయ్యగానే జనం చచ్చిపోతారా?" ఎకసెక్కంగా అన్నాడు పరశురాం.

"లేదు. ఆ పూజలో వాడిన అగరుబత్తుల పొగ ఒక ప్రత్యేక దిశలో పయనిస్తుంది... ఆ దిశలో వున్న ఇళ్లల్లో ఎవరికో ఒకరికి మరణం ఖాయం... అదే పిండతీతు మృత్యు ధూపం—"

* * *

సరిగ్గా రాత్రి రెండు గంటలకు లేచాడు పరశురాం. మొహం కడుక్కొని, ఫ్లాస్కులో వున్న కాఫీ తాగి రిఫ్రెష్ అయ్యాడు.

మఫ్టీలోనే వున్నాడు. తెల్లటి చొక్కా,

లోపల స్వెట్టర్, ప్యాంటు జేబులో పోలీస్ స్పెషల్ రివాల్వర్ వుంది, ఫుల్ లోడ్‌లో— సేఫ్టీ క్యాచ్ ఇంకా తియ్యలేదు.

క్వార్టర్ తలుపు తాళం వేసి బయలుదేరాడు.

ఊరంతా నిశ్శబ్దంగా వుంది. పంచాయతీ వాళ్ల కక్కుర్తికి నిదర్శనంగా దీపాలు వెలవెలబోతూ వెలుగుతున్నాయి.

దూరంగా అడవిలో నుంచి అప్పుడప్పుడూ ఏవేవో శబ్దాలు.

పరశురాం స్టేషన్ దాటి చాలా దూరం వచ్చాడు.

అర్ధరాత్రి గాఢ నిద్రలో వుండవలసిన వూరు మేల్కొనుంది! అయితే ఏ ఇంటిలో దీపాలు వెలగడం లేదు—

పరశురాం పోలీసు సెన్సు చెబుతోంది— ఆ చీకటిలో ప్రతి ఇంట్లోనూ జనం మెలకువగానే వున్నారు.

ఏ ఇంటి తలుపు తీసి లేదు.

ఊరిలో పులి తిరుగుతోంది అన్న పుకారు పుడితే ఎంత ఉత్కంఠతో అంత ఉత్కంఠ కనుపిస్తోంది.

ఆ చీకటిలో ఎన్నో కళ్లు తనని గమనిస్తూన్నట్టు పరశురాం గ్రహించాడు.

సరిగ్గా పిండతీతు ఇంటి దగ్గర ఆగాడు. ఇంట్లో ఒకటో రెండో దీపాలు వెలుగుతున్నాయి. ఇంటి తలుపులు తీసే వున్నాయి. గుమ్మం దగ్గర నిలబడ్డాడు. లోపలికి చూసాడు. ప్రమిదల్లో దీపాలు వరసగా.

దీపాల మధ్య ఎత్తుగా, సమాధిలా!

నడివయస్సు వున్న వ్యక్తి పీటమీద కూర్చుని వున్నాడు. ఆ ప్రక్కనే ఒక స్త్రీ, ఒక యువకుడు. నడివయస్సు మనిషి పిండతీతు.

"ఒరే నరసిమ్మా!" నడివయస్సు వ్యక్తి అరిచాడు. అరుస్తూ ఏడుపు

ఎంతో ధైర్యవంతుడయిన పరశురాం ఆ అరుపుకి అదిరిపడ్డాడు.

ఆ నిశ్శబ్దంలో వూరంతా ప్రతిధ్వనించింది అతని గొంతు. ఊరు వులిక్కిపడింది.

## ఖరీదైన చిత్రం



"న్యూయార్క్‌లో చూడముచ్చటైన 'ఇద్దరు స్త్రీలు' అనే ఒక పెయింటింగ్ వేలం పాటలో 1.21 కోట్ల రూపాయలకు అమ్ముడు పోయిందట. ఒక పెయింటింగ్ మీద ఇంత ధనాన్ని ఎవరూ (దుర్) వినియోగం చేయలేదు. ఈ పెయింటింగ్ వేసిన చిత్రకారుడి పేరు విలియం డీ కోయింగ్.

– శ్రీ శారద

సగం తెరుచుకున్న తలుపులు, కిటికీలు ధడధడా మూసుకున్నాయి.

నల్లటి దృఢమైన శరీరం ఆ నడివయస్కుడిది. పల్చటి జుట్టు, నెరిసిన గుబురు మీసాలు. పసి నిమ్మకాయల దండ మెడలో వేసుకున్నాడు.

పళ్లాలలో గుట్టగా కుంకుమ, పసుపు, కట్టగా కట్టిన అగరుబత్తులు.

"నరసిమ్మా!" కీచుగా అరిచింది ఆ స్త్రీ వికృతంగా. భయంకరంగా— ప్రేతాత్మలను పిలుస్తోందా!

"నరసిమ్మా" అని ఆ యువకుడు, విచిత్రమైన గొంతుకతో గాలిలో హఠాత్తుగా కదలిక.

వాళ్లు తదేకంగా ఆ సమాధివైపే చూస్తున్నారు.

కొన్ని క్షణాల తర్వాత వాళ్లందరూ ఒక్కుమ్మడిగా అరిచారు.

"నరసిమ్మా—" కర్ణభేరి పగిలేటట్టు.

ఒక్కొక్కరి గొంతే ఒళ్లు జలదరించేదిగా వుంది. అందరి గొంతులూ [illegible] ఒక్కసారి కోరస్‌గా వినబడేసరికి, పరశురాం అప్రయత్నంగా ఒక్కడుగు వెనక్కు వేసాడు

ఏవో అర్థంకాని మంత్రాలతో పూజ మొదలైంది.

పరశురాం ఓపిగ్గా జరిగేదంతా చూస్తూ అక్కడే నిలబడ్డాడు.

పిండతీతుకు, అతని భార్యకు, కొడుక్కీ (పరశురాం అలా అనుకున్నాడు) త[illegible]న్నట్టు తెలుసునని పరశురాం సిక్[illegible] చెబుతోంది.

పూజ ఆఖరిన, హారతి, అగరు వత్తుల ధూపం, అగరువత్తుల వాసన చాలా స్ట్రాంగ్‌గా ఆ ప్రదేశమంతా నిండిపోయింది.

పరశురాం ఇక అక్కడ వుండడం అక్కర్లేదని అనుకున్నాడు మామూలు పూజ. కనీసం కోడి పుంజునైనా బలి ఇవ్వలేదు. మరి ఆ జవాను అలా భయపడ్డాడేమిటి?

"నరబలి" అంటూ చాలా ఆర్భాటం చేస్తున్నారే పోలీస్ స్టేషన్‌లో వాళ్లు.

ఆ పరగుణం అంతలా భయపెట్టాడేమిటీ?

ఇంటికి వచ్చి పరశురాం మంచంమీద వాలిపోయాడు.

కొద్దిసేటప్లో నిద్రలోకి జారిపోయాడు.

* * *

"సార్! చాలా ప్రొద్దుపోయింది— లేవండి" అని జవాను అరుస్తూంటే నెమ్మదిగా కళ్ళు తెరిచాడు పరశురాం.

టైము పదయింది.

[illegible] అలసటగా వుంది. పిండతీతు పూజ ప్రభావం తనమీదకు ఆవహించిందా!

నవ్వుకున్నాడు పరశురాం— గంటల తరబడి నిలబడి పిండతీతు పూజా తతంగం అంతా చూసాడు. అందుకే శరీరం మొరాయిస్తోంది.

మధ్యాహ్నం వరకు "టపాల్" చూసి, రాయవలసిన రిపోర్టు రాసి, రైటర్‌కి ఇచ్చాడు డిస్పాచ్ చేయమని.

సాయంత్రం టీ తాగుతూ అడిగాడు తన పర్సనల్ జవాన్ని.

''రాత్రి పిండతీతు పూజ జరిగిందా!''

''పూజ పూర్తయిందో లేదో చూసినవా ళ్లెవరూ వుండరు. ఆ పూజ చూసే ధైర్యం ఎవరికీ వుండదు... కాని పూజ పూర్తయిన ట్టు తెలిసింది—''

''ఎలా తెలిసింది?''

''పిండతీతు పూజ పూర్తయితే ''పిన్‌సా ''లో ఓ శవం లేస్తుంది. మోతుబరి చినవీరభద్రయ్య ఇంట్లో ఆయన రెండో కొడుకు పోయాడు—''

పరశురాం చేతిలో కప్పు జారిపడింది.

''లేదు— అలా జరగడానికి వీల్లేదు. పిండతీతు పూజ నేను పూర్తిగా చూసాను— డ్రైవర్ని పిలు— చినవీరభద్రయ్య ఇంటికి వెళ్లాలి—''

జవాన్ విభ్రాంతపోయాడు. పిండతీతు పూజ చూసారా! పిండతీతు పూజ చూస్తే, ఇక పిండమే అని అంటారు— సార్! మీరు పారిపొండి సార్—'' వాడు ఏడుస్తూ అన్నాడు.

''షటప్! కాల్ డ్రైవర్!''—

క్షణాల్లో జీపు బయలుదేరింది. డ్రైవర్ చినవీరభద్రయ్య ఇంటి ముందు జీపు ఆపాడు.

ఇంటి ముందు జనం గుమిగూడి వున్నారు.

పోలీసు జీపు చూడగానే జనం దారి ఇచ్చారు. పరశురాం అప్రయత్నంగా తలమీద టోపీ తీసి చేత్తో పట్టుకున్నాడు.

తెల్లటి గుడ్డకప్పి వున్న శవం.


అప్పుడే స్టెతస్కోపుతో ఒక వ్యక్తి బయటకు వస్తున్నాడు.

అతన్ని ఆగమని సంజ్ఞచేసి, చినవీరభద్రయ్య దగ్గరకు వెళ్లాడు పరశురాం.

''సారీ! వీరభద్రయ్యగారూ! ఎలా జరిగింది—'' అడిగాడు.

''ఇది పోలీసు కేసు కాదు. ఇది ఈ వూరి రాత—'' జనంలో ఎవరో అన్నారు.

''నిన్నటి వరకు బాగానే వున్నాడు— అర్ధాంతరంగా— ఇలా'' మరొకరన్నారు.



"వివరంగా చెప్పండి—" అన్నాడు పరశురాం.

చిన వీరభద్రయ్య గొంతు సవరించుకుని చెప్పాడు.

"ఇదంతా ఆ పిండతీతు పూజ చేసిన అనర్థం. వాడి అగరు వత్తుల పొగ పెట్టిన శాపం. ఆ మృత్యుధూపం మా పాలిట, అశ్రుగీతం—"

చిన వీరభద్రయ్య చెప్పినది శ్రద్ధగా విన్నాడు పరశురాం బయటకు వచ్చాడు.

స్టెతస్కోపు వ్యక్తి బయట కాచుకున్నాడు. తనని తాను పరిచయం చేసుకున్నాడు.

"నేను ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ని".

"WHAT IS YOUR DIAGNOSIS OF THIS DISEASE–"

"అదే తెలియదు. అంతుబట్టని రోగం "పిన్‌సా" గ్రామాన్ని కబలిస్తోంది. ఎవరికి ఎప్పుడు మూడుతుందో— మాకూ భయంగా వుంది. మా అనుమానం పిండతీతు మీద వుంది.

"డాక్టర్! మీరూ బిలీవ్ చేస్తున్నారా?"

"ఎస్—"

* * *

ఆ రోజే పరశురాం డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కి వెళ్లాడు. డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ ఏదో ఆపరేషన్లో వున్నాడు.

ఆయన వచ్చేటంత వరకు అక్కడే వున్నాడు.

మధ్యాహ్నం వాలుగయిపోయింది.

"I AM S.H.O. OF PINSA VILLAGE"

"పిండతీతు కేసా?" అది ఎక్స్ట్రా నేచురల్ ఫోర్సెస్ వల్ల జరుగుతోందని నా అనుమానం"

"మీరు నమ్ముతున్నారా?"

"వై నాట్!"

పరశురాం కోపంగాను, చిరాగ్గానూ అన్నాడు.

"ఇటీజ్ ఎన్ ఇన్‌సల్ట్ టు యువర్ ప్రొఫెషన్"

జిల్లా వైద్యాధికారి అహం దెబ్బతిన్నట్టుంది.

"యు ఆర్ టాకింగ్ టూ మచ్" — అన్నాడు.

పరశురాం బయటకు వచ్చేసాడు.

"పిండతీతు పూజకు ఇంతటి మహిమ వుందా? డాక్టర్లు కూడా అతని శక్తి నమ్ముతున్నారు— ఈవెన్ పరగుణం బిలీవ్స్—"

అప్పుడు గుర్తుకొచ్చింది, ప్రొఫెసర్ అయ్యల వరసయ్య పేరు.

వయస్సులో వీళ్లందరికన్నా పెద్ద! కాని..

సైంటిఫిక్ టెంపరులో యువకుడు!!

పోలీసు జీపును పట్టణం శివార్లకు నడిపించాడు.

ప్రొఫెసర్ అయ్యల వరసయ్య వూరికి దూరంగా ఇల్లు కట్టుకుని ప్రశాంతంగా రిటైర్డ్ జీవితాన్ని గడుపుతున్నాడు.

అప్పటికే సంధ్య చీకట్లు ముసురుకుంటున్నాయి.

పరశురాం తనను తాను పరిచయం చేసుకున్నాడు. "పిన్‌సా" గ్రామంలో

జరిగే వింత సంఘటనలు చెప్పాడు.

"పిండతీతు ప్రతీ చదుర్దశినాడు పూజ చేస్తాడు. అప్పుడు రేగిన అగరు ధూపం, మృత్యురూపంలో పయనించి, ఆ వూరిలో ఎవరివో ఒకరిని కబళించేస్తోంది" అయ్యాల నరసయ్య చెప్పడం ప్రారంభించాడు.

పరశురాంకు ఆ విషయాలు తెలుసు. పెద్దవాళ్లు ఉపోద్ఘాతం లేకుండా ఏదీ చెప్పరని అనుకుని మౌనంగా వింటున్నాడు.

"నరసిమ్మ అని అతని చిన్న కొడుకు "పిన్‌సా" చెరువులో స్నానానికని వెళ్లి మునిగిపోయాడు. పిండతీతుకు నరసిమ్మంటే ప్రాణం. భరింపరాని దుఃఖంతో పిండతీతు నరసిమ్మను సమాధి చేసాడు.

అయితే అలా ఎన్నాళ్లో కాదు... నాలుగయిదు రోజుల్లో అతని అవశేషాలను తవ్వి, తన నట్టింట్లో పెట్టుకున్నాడు. సమాధి మళ్లీ కట్టాడు. ప్రతీమాసం నరసిమ్మ మునిగిపోయిన రోజున పెద్దపెట్టున పూజ చేస్తాడు... అప్పుడు లేచిన ధూపం ఆ గ్రామంలోని వాళ్లను తినేస్తుంది—"

పరశురాం అడిగాడు— "ఊరి జనం ఏదో ఒకటి చెయ్యొచ్చుగా?"

ఏం చేస్తారు? ఊరు వదలి వెళ్లలేరు. చాలామంది వ్యవసాయదారులు— పాల వ్యాపారం చేసేవాళ్లు— దేర్ ఈజ్ నో ప్లేస్

"ఇంకేదయినా—"

"ఏమో!"

"మీరు కూడా ఇది సైన్సు కందని విషయం అనుకుంటున్నారా?"

"ఇప్పుడున్న ఎవిడెన్సునుబట్టి అంతే అనుకోవాలి"

పరశురాం అయ్యాల నరసయ్య దగ్గర సెలవు తీసుకుని "పిన్‌సా" బయలు దేరాడు.

అర్ధరాత్రి "పిన్‌సా" చేరుకుని నిద్రపోయాడు. అయ్యాల నరసయ్య ఆఖర్న అన్న మాట అతన్ని వేధిస్తోంది. ఆ ఊరిజనం, నరసిమ్మను చెర్లో తోసేసారని పిండతీతు నమ్మకం—"

* * *



## అలలు

"రజనీ! ఎగిసిపడే ఈ అలల్ని చూస్తే నీకేమనిపిస్తోంది!"

పరవశంగా అడిగాడు ప్రియుడు.

"ఇది వరకు నన్ను బ్లాక్‌మెయిల్ చేసిన రాజాని యిందులోకి తోసి చంపడం గుర్తొస్తోంది"! ఠక్కున చెప్పి నాలిక్కొర్చుకుంది రజని.

—గొంటు శ్రీనివాస్ (కిడిమి)

రోజులు గడిచిపోతున్నాయి. పిండతీతు మిస్టరీ విడలేదు.

ఒకరోజు పిన వీరభద్రయ్య పోలీసు స్టేషనుకు వచ్చాడు.

''ఇన్‌స్పెక్టరుగారూ! మళ్లీ చతుర్దశి వస్తోంది— ఊరంతా గడగడలాడిపోతోంది— ఈసారి ఎవరికి రాసి వుందో— మీరేదన్నా చెయ్యాలి—''

''ఏం చెయ్యాలి?''

''అరెస్టు చెయ్యండి— ఆ మంత్రాల పిండతీతుని''

''ఇండియన్ పీనల్ కోడ్‌లో పూజ చేసినందుకు అరెస్టు చెయ్యడానికి ప్రావిజన్ లేదు''

''పోనీ! ఆ నరసిమ్మ సమాధిని పెళ్లగించండి... స్మారక చిహ్నాలు విరగ్గొడతారు గదా'' చిరాగ్గా అన్నాడు వీరభద్రయ్య.

''నో— అదీ లాభం లేదు—''

''పోనీ మేం ఆ పని చేస్తే—''

''ట్రెస్ పాసింగ్ అండ్ డిస్ట్రక్షన్ ఆఫ్ ప్రైవేట్ ప్రాపర్టీ నేరం క్రింద అరెస్టు చెయ్యవలసి వస్తుంది'' పరశురాం అన్నాడు.

చిన వీరభద్రయ్య విసురుగా లేచి వెళ్లిపోయాడు.

* * *

మళ్లీ చదుర్దశి వచ్చింది— మళ్లీ పిండతీతు పూజ—

పరశురాంకి వంటచేసే జవాను వార్తలు తెస్తూనే వున్నాడు పిండతీతు పూజకు బలయిన అభాగ్యుల గురించి.

హఠాత్తుగా పరశురాంకు జ్వరం వచ్చింది. వాంతులు, విరేచనాలు సలసలకాగే జ్వరం, వళ్లు తెలియని స్థితిలో వుండగా పోలీసు జవాన్లు జిల్లా ఆసుపత్రిలో చేర్చారు.

రెండు రోజుల తర్వాత పరశురాంకు తెలివి వచ్చింది.

పదిరోజుల తర్వాత కోలుకున్నాడు.

రెండు వారాల తర్వాత డ్యూటీలో చేరాడు. జిల్లా కేంద్రం నుండి ''పిన్‌సా''కు వస్తూ వుండగా, పోలీసు జవాను నెమ్మదిగా అన్నాడు పరశురాంతో.

''చూసారా సార్! పిండతీతు దెబ్బ— ఈసారి అగరు ధూపం మన పోలీసు స్టేషను వైపు వచ్చింది. అప్పుడే అనుకున్నా, మన వాళ్లెవరికో మూడిందని. అది మీరనుకోలేదు అప్పుడు. కాని తర్వాత తెలిసింది. మీరు ఓసారి స్వయంగా వెళి పిండతీతు పూజ చూసారని... అందుకే అప్రమత్తంగా వుండి సమయానికి మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్పించాను—''

పరశురాం నవ్వుతూ చూసాడు.

''అంటే పిండతీతు పూజ ప్రభావం జిల్లా ఆసుపత్రిలో వుండదా?''

''అది ఎక్కడయినా వుంటుంది—''

''మరి—''

జవాను చెప్పాడు మెల్లిగా— ''మీకు జ్వరం వచ్చిన రెండో రోజు ఊరిజనం పిండతీతు ఇంట్లో సమాధిని తవ్వేసారు''.

పరశురాం నివ్వెరపోయాడు.

''ఎవరు చేసారు?''

చినవీరభద్రయ్య వాళ్ల మనుషులు. ఇక ఈ వూరికి అగరు ధూపం పీడ పోయినట్టే.

పరశురాం మనసులో ఫుల్ ఆపరేషన్లో వున్న బోరింగ్ మెషీన్లలా తొలుస్తోంది ఆ ఆలోచన.

"అయితే అతీత శక్తి పిండతీతు అగరు ధూపంలో వుందా"?

* * *

సరిగ్గా నాలుగు రోజుల తర్వాత, పరశురాంకు నిజామాబాద్ బదిలీ అయింది.

పిండతీతు మిస్టరీ విడకుండానే వెళ్లిపోయాడు. చార్జ్ తీసుకోడానికి వచ్చిన వెంకటేశ్వరరావుకి "పిన్‌సా" గురించి అస్సలు చెప్పలేదు.

కొత్త చోట చేరినా "పిన్‌సా" గ్రామపు ఆలోచనలు పరశురాంని వీడలేదు.

దాదాపు మూడు నెలల తర్వాత పరశురాంకు ఓ విషయం తెలిసింది.

"పిన్‌సా" నుంచి తన బదిలీ మామూలుగా జరగలేదు. తన మామగారు చాలా హై లెవెల్లో ప్రయత్నించి బదిలీ చేయించారుట. అందుకేనేమో "పిన్‌సా" పేరెత్తితే తన భార్య మంగళసూత్రం కళ్లకద్దుకుంటుంది—"

పరశురాంకు 'ఇన్సల్టింగ్'గా ఫీలయ్యాడు. సూపర్‌స్టిషన్ వైఫ్... సూపర్‌స్టిషన్ ఫాదర్—ఇన్—లా...

అప్పుడే పోస్ట్‌మాన్ రెండు లెటర్స్ తెచ్చిచ్చాడు.

ప్రొఫెసర్ అయ్యల నరసయ్య నుంచి, ఒకటి.

"పరశురాం— "పిన్‌సా" మిస్టరీ గురించి తెలుసుకోవాలన్న నీ ఆకాంక్ష నాకు తెలుసు. అది ఒక కొలిక్కి వచ్చింది. దీని కంతకీ కారణం "పిన్‌సా"లో ప్రవహిస్తున్న "స్థాయిగంగ". ఆ నీటిలో ఒక మిస్టీరియస్ వైరస్ ప్రవేశించింది. స్టైఫిల్‌కొక్కై బ్యాక్టీరియా లక్షణాలున్న వైరస్. బంగ్లాదేశ్‌లో కొని కలరాలకు కారణమైన వైరస్ స్ట్రైయిన్స్ వున్నాయి. ఏసిడ్ ఫాస్ట్ బేసిలై టెస్టులో కూడా కనబడింది. ఇంకా సరిగా నిర్ధారణ

## వేగంగా ఎగిరే పక్షి

"పొట్టి తోకవానకోవెల పక్షి మిగిలిన పక్షులన్నింటికంటే అత్యంత ఎక్కువ వేగంగా ఎగరగలదు. గంటకు 276.5 మొదలుగా 353.3 మై దూరం ఎగురుతుంది. ఇవి ఎక్కువగా కాచా కొండ ప్రాంతాలలో ఉంటాయి. ఇవి ఎప్పుడూ ఎగురుతూనే ఉంటాయి.

– డి.యస్.మూర్తి



కాలేదు. పాయింట్ ఏమిటంటే 'పిన్‌సా' మరణాలు ఈ బ్యాక్టీరియా వల్లో వైరస్ వల్లో అని నమ్ముతున్నాను. మన దగ్గర మందులున్నాయి.


పి.ఎస్.— నీకు వాడిన మందులు మంచి రిజల్టు ఇచ్చాయి.

రెండో ఉత్తరం, పరశురాం పర్సనల్ జవాను నుంచి.

"సార్! పిండతీతు జనానికి పంపిన రోగం అది అణ్ణే కొట్టింది. ఆడు అదే రోగంతో సచ్చిండు— ఇక మా పిన్‌సాకేమీ భయం లేదు—"

పరశురాం రెండు ఉత్తరాలు కొన్ని క్షణాలు చూసి, రెంటిని తన పర్సనల్ ఫైలులో దాచుకున్నాడు.

అతనికిప్పుడు మనసు తేలిక పడింది.



డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)